భూగర్భజలశాఖ డైరెక్టర్‌కు అభినందనలు



ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర ప్రభుత్వ భూగర్భ జలశాఖ నూతన డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.లక్ష్మాకు తెలంగాణ రాష్ట్ర రిజిస్టర్ హైడ్రోజియలజిస్ట్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గతంలో జాయింట్ డైరెక్టర్‌గా పని చేసిన ఆయన వాటర్ డెఫిసిటిని సమర్ధవంతగా నిర్వహించి నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టును విజయవంతగా పూర్తి చేసిన్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ డాక్టర్ హరిరమావత్, గౌరవ సలహాదారు జి.నాగేశ్వర్‌రావు, బై రెడ్డి వెంకటరంగారెడ్డి, డా.సైదులు, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు



పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ బోలక్‌పూర్ ప్రాంతంలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైయింది. బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు మర్రి పురురవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి పురురవరెడ్డి మాట్లాడుతూ ..బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి అనూహ్యస్పందన లభిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమలో బీజేపీ నాయకులు శివరామక్రిష్ణ, గుంటి సత్యనారాయణ, ఈశ్వర్, రాజ్ కుమార్, అండాలు, శ్రీనివాస్, గోపి, రఘునాథ్ గౌడ్, వికాస్, నరేష్, శ్రవణ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఓపెన్ అంటే ఓసీలకు పరిమితం కాదు’

ఉస్మానియా యూనివర్సిటీ: ఓపెన్ కేటగిరి అంటే కేవలం ఓసీలకు (అగ్రకులం) పరిమితం కాదని, అధిక మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా అర్హులని ఓయూ జేఏసీ అధ్యక్షుడు మర్రి అనిల్ కుమార్ ఆదివారం పేర్కొన్నారు. గ్రూప్‌–1లో 200 పోస్టులు ఉంటే 1:50 మంది అభ్యర్థులను ఓసీలనే ఎంపిక చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ పరిశీలించి ఓపెన్ కేటగిరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలలో మెరిట్ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. గ్రూప్‌–1 నోటిఫికేషన్‌పై ఉన్న కేసులు పరిష్కారం అయ్యాకే మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

గోశాలలో ప్రత్యేక పూజలు



గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌నాయకులు

పద్మారావునగర్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు కేక్‌కట్ చేసిన సంబరాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ప్రేమ్‌కుమార్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినం సందర్భంగా గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వినయ్‌కుమార్, భరత్‌కుమార్, రంజిత్, సురేష్, శివప్రసాద్, సాయి పాల్గొన్నారు.

పండుగల గొప్పతనాన్ని చాటిచెప్పాలి



సమీక్షా సమావేశంలో కోట నీలిమ

సనత్‌నగర్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట నీలిమ అన్నారు. ఉత్సవాలకు సంబంధించి భద్రత ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ నేతలతో ఆమె సమావేశమై సమీక్షించారు. మన పండుగలను నేటి తరానికి తెలియజేస్తూ వాటి గొప్పతనాన్ని చాటిచెప్పాలన్నారు. పండుగలు ఐక్యతను ప్రతిబింబిస్తాయని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సహకారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, గోవింద్ రాజ్, నవీన్‌రాజ్, శంకర్‌గౌడ్, కృష్ణయాదవ్, గోదాస్ నవీన్, రాజేశ్వరి, ముట్టు తదితరులు పాల్గొన్నారు.

‘కొండా సురేఖకు అండగా ఉంటాం’

ఉస్మానియా యూనివర్సిటీ: మంత్రి కొండ సురేఖకుఅండగా ఉంటామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆదివారం పేర్కొన్నారు. హీరో నాగార్జున కుటుంబంపై మంత్రి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని తప్పును ఒప్పుకున్న సినీ వర్గాల వారు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. మెదక్ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్‌రావు నూలుపోగు మంత్రి సురేఖ మెడలో వేస్తే సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే ఒక్కరు స్పందించలేదు కానీ నేడు హీరోలకు మద్దతుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి కొండ సురేఖపై ఎన్నికుట్రలు చేసినా బీసీ సమాజం అండగా ఉండికాపాడుకుంటామని లింగంగౌడ్ పేర్కొన్నారు.

గృహిణి అదృశ్యం



రోజీ

అడ్డగుట్ట: గృహిణి అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. తుకారాంగేట్‌లోని సమోసా గార్డెన్ సమీపంలో నివాసముండే ఎన్.రోజీ(30) గృహిణి. పదేళ్ల క్రితం మహేష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన రోజీ తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త మహేష్ తుకారాంగేట్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు..
ఉత్సాహంగా బతుకమ్మ



అన్నపూర్ణదేవిగా మహంకాళి అమ్మవారు



మహంకాళి దేవాలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న దృశ్యం



లలితాదేవి అలంకారంలో రాజరాజేశ్వరీదేవి

రసూల్‌పురా: కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డు న్యూబోయిన్‌పల్లి కంసారి బజార్ వివేకానంద వెవెల్ఫేర్ అసోసియేషన్, బోలా శంకర్ యూత్ అసోసియేషన్, దర్జీబస్తీ, పెద్ద తోకట్ట తదితర ప్రాంతాల్లో శరన్నవరాత్రి, బతుకమ్మ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృత సంప్రాదాయాలు ప్రతిబింబించే విధంగా మహిళలు, యువత ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ ఆడుతూ బతుకమ్మ పాటల్లో నృత్యాలు, కోలాటం చేస్తూ అత్యంత ఉత్సాహంతో పాల్గొంటున్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బెన్ని, నాగరాజు శివ, మహవీర్, సురేష్ గోపన్న, శంతన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు

రాంగోపాల్‌పేట్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవా సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం దేవాలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం కూకట్‌పల్లి మయూరి నృత్యాలయ, నాట్య మయూరి డ్యాన్స్ అకాడమికి చెందిన కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

నేడు బతుకమ్మ ఉత్సవాలు

మహంకాళి ఆలయ ప్రాంతంలో ఈ నెల 7వ తేదీ సాయంత్రం 6గంటలకు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో మనోహర్‌రెడ్డి తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు హాజరై ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.

లలితాదేవిగా రాజరాజేశ్వరీదేవి

మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరీ అమ్మవారు ఆదివారం లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



మేడిబావి కనుకదుర్గ ఆలయంలో అన్నదానం



సీతాఫల్‌మండి ఉప్పలమ్మ సమేత విజయదుర్గా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సామల హేమ



ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు



శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



ప్రణవనాదం సంగీత అకాడమి ఆధ్వర్యంలో బేగంపేట మయూరిమార్గ్‌లో సంగీత ఆరాధన..

నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి




మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బౌద్ధనగర్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మొదటగా తెలంగాణలోనే అమలు చేస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి మాదిగలను మోసం చేశాడని ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ అన్నారు. ఆదివారం బౌద్ధనగర్ డివిజన్‌లో ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అధికారమిచ్చిందన్నారు. దేశంలో మొదటగా తెలంగాణలోనే అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటించి రెండు నెలలుగా మాదిగ జాతిని రెండు నెలలుగా నమ్మించారన్నారు. ఇప్పుడు అన్ని ఫలితాలు వర్గీకరణ లేకుండా ప్రకటిస్తున్నాడని, డీఎస్సీ ఫలితాలలో వర్గీకరణ అమలు చేయకుండా నియామకపత్రాలు ఇవ్వబోతున్నాడని, దీంతో వేలాది మంది మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘ పోరాటంతో సాధించిన వర్గీకరణ విజయాన్ని మాదిగలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. వర్గీకరణ అమలు చేయని రేవంత్‌రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయబోతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి బషీర్‌బాగ్‌బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రాజీవ్ ప్రదీప్, శివప్రసాద్, సాయికుమార్, దేవేందర్, గిరి, మురళీధర్, రాజీవ్, శ్రీధర్ మహేష్, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

ఓయూ నూతన వీసీ రాకపై ఉత్కంఠ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూకు నూతన వీసీ రాకపై క్యాంపస్‌లో ఉత్కంఠ నెలకొంది. సెర్చ్ కమిటీ సమావేశం ముగిసి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసిన విషయం విధితమే. ముగ్గురులో ఎవరు ఉన్నారనే విషయమై చర్చ మొదలైంది. 107 ఏళ్ల ఓయూకు ఇంత వరకు ఎస్సీ, ఎస్టీ, మహిళా ప్రొఫెసర్లు వీసీలు కాలేదనే వాదన బలంగా వినిపిస్తున్న తరుణంలో ఈ సారీ ఎస్సీ వర్గాలకు చెందిన ప్రొఫెసర్‌ను వీసీగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో వరుసగా మూడు పర్యాయాలు బీసీ ప్రొఫెసర్లను వీసీలుగా పదవిలో కొనసాగినందున ఈ సారీ ఓయూకు బీసీలను నియమించే అవకాశం లేదు. ఎస్టీ, మహిళల్లో పాలన అనుభవం గల ప్రొఫెసర్లు లేనందున ఓసీ లేదా ఎస్సీలకు వీసీ పదవీ దక్కే అవకాశం ఉందని సీనియర్ ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. వీసీ రాకపై ఓయూలో ఉత్కంట ఉన్న దసరా సెలవుల తర్వాతే రానున్నట్లు సమాచారం.

కమనీయం.. శ్రీనివాస కల్యాణం



సనత్‌నగర్: బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఆలయ ధర్మకర్త విశాల్‌సూదం ఆధ్వర్యంలో స్వర్ణగిరి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ దిట్టకవి శ్రవణ్‌చే వేద మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ స్వామి కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

లంబాడీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడీలకు చోటు కల్పించాలని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం (టీడీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ జోడోయాత్రలో బెల్లయ్య నాయక్ పాల్గొనడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో లంబాడీ నేతలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఇందిరామ్మ పేరు చెప్పి లంబాడీల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి మంత్రి అన్ని వర్గాలకు అవకాశం కల్పించి 12శాతం జనాభా గల లంబాడీలను విస్మరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా లంబాడీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడించడంతో పాటు రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సురేందర్ నాయక్, నరహరి, వెంకన్న, రమేష్, తిరుమల్, బలరాం పాల్గొన్నారు.

ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరానికి విశేష స్పందన..

సనత్‌నగర్: శ్రీనివాస గౌర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట ఎస్‌బీటీనగర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆక్యుపంచర్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ప్రముఖ ఆక్యుపంచరిస్ట్ డాక్టర్ దీపక్ హాజరై వైద్య సేవలను అందించారు. ఎస్‌బీటీనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన దాదాపు 100 మంది ఈ శిబిరంలో పాల్గొని ఉచిత సేవలను పొందారు. ఈ శిబిరానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ హాజరై నిర్వాహకులను అభినందించారు.

తలసానికి సీఎం జన్మదిన శుభాకాంక్షలు

సనత్‌నగర్: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కార్యాలయానికి పూలబొకే, లేఖను పంపారు. అంతేకాకుండా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. తనకు శుభాకాంక్షలు తెలపడం పట్ల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

తలసాని శ్రీనివాస్‌యాదవ్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న గుర్రం పవన్ కుమార్ గౌడ్

సికింద్రాబాద్: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు పురస్కరించుకొని మధునగర్ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బాలిరెడ్డి, సభ్యులు ప్రకాష్, ధనశేఖర్, ప్రమోద్, శ్రీకాంత్‌రెడ్డి, డీఎస్ఎన్ రెడ్డి, టాటా సై్క శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి బాబురావు, శైలేందర్, జగదీష్ గౌడ్, మహేందర్ గౌడ్, రవీందర్ సాగర్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి వ్యాయామం అవసరం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్: ఆరోగ్య పరిరక్షణ...మానసిక ప్రశాంతతకు వ్యాయామం, యోగా, వాకింగ్ వంటివి ఎంతో దోహదపడుతాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. బన్సీలాల్‌పేట్ నెక్లెస్ ఫ్రెడ్ పార్కులో ఆదివారం ఓపెన్ జిమ్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రికమైన జీవన విధానంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి కొంత సమయం ఇవ్వాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ప్రజల సౌకర్యార్థం 40 ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్థానిక ప్రజలు ఎంతో మంది వీటిని ఉపయోగించుకుంటూ వ్యాయామం చేసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నెక్లెస్ ఫ్రెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమీర్ షా, ప్రధాన కార్యదర్శి వినీత్, ఉపాధ్యక్షులు యాదగిరి, కోశాధికారి దీపక్, బీజేపీ అధ్యక్షులు వెంకట్, కిషన్‌లాల్, ప్రమోద్ జైన్, నవీన్ జైన్, వెంకటేశ్వర్‌రావు, నీలేష్‌లతో పాటు సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ టి. రాజశేఖరరెడ్డి, నాయకులు రమేష్ రామ్, వై. శ్రీనివాస్, ఎస్. రాజు, శివరామక్రిష్ణ, శివలింగం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తలసాని ప్రత్యేక పూజలు



రాంగోపాల్‌పేట్: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం వెస్ట్‌మారేడుపల్లిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు తీర్థప్రసాదాలు ఆయనకు అందించారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నాగేందర్, ఆకుల హరికృష్ణ, దీపక్ గుప్త తదితరుల పాల్గొన్నారు.

శ్రవణానందం వేదపారాయణం

చిలకలగూడ: సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్‌లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు నిర్వహించిన వేద పారాయణం ఆహుతుల్లో ఆధ్యాత్మిక పారవశ్యాన్ని నింపింది. పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలతో అలంకరించి, వేదస్వస్తి, ముత్యపుఅలంకరణ, అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారు హనుమంత వాహనంపై దర్శనమిస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని, ఆగమ పండితులు మద్వాధూల రమాకాన్తాచార్యుల నేతృత్వంలో పాంచరాత్ర ఆగమ పద్ధతిలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రాజేష్ కుమార్, చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్‌చైర్మన్ వేణుగోపాలరావు తెలిపారు. ఆలయ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, ఆత్మరామసూర్య సుబ్రహ్మణ్యం, నారాయణన్, శివశంకరన్, షన్ముఖ రెడ్డి, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కనుల పండువగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న మాజీ కార్పొరేటర్



బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

అమీర్‌పేట: బతుకమ్మ వేడుకలు కనుల పండువగా జరుగుతున్నాయి.అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో వేడుకలను వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు బాస లక్ష్మి, నాగలక్ష్మి,రాణికౌర్,అరుణరాణిబాయ్ తదితరులు పాల్గొన్నారు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయం,పరిసరాలు కిటికిటలాడాయి.

జెక్‌కాలనీలో బతుకమ్మ వేడుకలు

సనత్‌నగర్: సనత్‌నగర్ జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నార్త్‌స్ట్రీట్‌లోని వనమాల రెసిడెన్సీ వద్ద ఆదివారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీకి చెందిన మహిళలు బతుకమ్మలతో విచ్చేసి ఒక్కచోట పేర్చి పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు.



దసరా సంబురం..ఆధ్యాత్మిక వైభవం..



గజలక్ష్మీ అలంకారంలో సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలోని దుర్గాదేవి..



బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో...

సనత్‌నగర్: ఎటుచూసినా ఆధ్యాత్మిక సందడే. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిసి సందడిగా మారాయి. సాయంత్రమైందంటే సాంస్కృతిక సంబురం అంబరాన్నంటుతుంది.త దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వాడవాడలా వైభవోపేతంగా జరుగుతున్నాయి. రోజుకొక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ కనువిందు చేస్తున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి విశేష పూజలు జరుపుతున్నారు. ఉత్సవ కమిటీల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలో దుర్గాదేవి, బేగంపేట కట్టమైసమ్మ ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. ఆయన వెంట కార్పొరేటర్లు కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరిశ్రీహరి, నాయకులు బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో అర్చకులు సుదర్శనాచార్యులుచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి.
- బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని భూలక్ష్మి అమ్మవారు ఆదివారం అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ నిర్మాణ ధర్మకర్త విశాల్ సూదం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ప్రతిరోజూ సాయంత్రం నిర్వహిస్తున్న దాండియా, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి.
- బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ట్రస్టీ చెక్కల సుభాష్‌ముదిరాజ్‌అధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.



సనత్‌నగర్‌లో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న వెల్లాల రామ్మోహన్..